TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 79 | బుధవారం 06-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

- రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహణ ఈ నెల 30 వరకు
- కొనసాగింపు సర్వేలో పాల్గొననున్న 85 వేల మంది ఎన్యూమరేటర్లు
- 36,559 మంది ప్రాథమిక పాఠశాలల ఎస్‌జిటి ఉపాధ్యాయులు
- 3414 మంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు
- మిగతా వారిలో ప్రభుత్వ మినిస్టీరియల్ ఉద్యోగులు
- సర్వే పూర్తయ్యే వరకు ప్రైమరీ స్కూళ్లకు ఒంటిపూట బడులు



# నేటి నుంచి కులగణన

**హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న కులగణ న కార్యక్రమం బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో ప్రారంభం కానున్నది. కులగణన సర్వే బాధ్యతలు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అప్పగించగించడంతో సర్వే పూర్తయ్యేవరకు ఒంటిపూట మాత్రమే పనిచేయనున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. ఉదయం 9 గం టల నుంచి మధ్యాహ్నంఒంటి గంట వరకు పాఠశాలలు పని చేయనున్నాయి. ఆ తర్వాత కులగణన సర్వే కార్యక్రమం కొనసాగనున్నది. ఇందులో 85 వేల మంది పాల్గొననుండగా, అందులో 36,559 మంది ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఎస్‌జిటి ఉపాధ్యాయులు, 3414 మంది ప్రాథమిక పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు కాగా మిగతా వారిలో ప్రభుత్వ మినిస్టీయల్ ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొనున్నారు. అయితే ఈ సర్వే నుంచి ప్రా థమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మినిహాయిం పు ఇచ్చింది.**

ఇంటింటికీ సమగ్ర సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాల సర్వే)కులగణనను సంబంధించిన ప్రశ్నావళిని ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 56 ప్రధాన ప్రశ్నలతో పాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలను ఖరారు చేసింది. పార్ట్-1లో యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధిం చి 58 ప్రశ్నలుండగా పార్ట్-2లో కుటుంబ వివరాలకు సం బంధించి 17 ప్రశ్నలున్నాయి. మొత్తం 7 పేజీల్లో వీటిని పూరించాల్సి ఉంటుంది. కుటుంబ యజమానితో పాటు కుటుంబంలోని సభ్యుల వ్యక్తిగత వివరాలను ప్రభుత్వం సేకరించనుంది. పార్ట్-1లో వ్యక్తిగత వివరాల్లో మతం, సామాజిక వర్గం, కులం, ఉప కులంతో పాటు మాతృభా ష, వైవాహిక స్థితి, పాఠశాల రకం, విద్యార్హత, ఉద్యోగం, ఉపాధి, కుల వృత్తి, వార్షిక ఆదాయం, ఐటి రిటర్న్, స్థిరాస్తులు, ధరణి పాసుబుక్ నెంబర్, రిజర్వేషన్‌తో పొందిన ప్రయోజనాలు, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన సంక్షేమ పథకాల పేర్లు, రాజకీయ నేపథ్యం, వలస వివరాలను సేకరిస్తారు. కుటుంబ వివరాలు పార్ట్-2లో నమోదు చేస్తారు. ఇందులో గత ఐదేళ్లలో తీసుకున్న రుణాల వివరాలు, పశుసంపద, స్థిరాస్తి, చరాస్తి వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృ హం రకం, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్ వివరాలు తెలపా ల్సి ఉంటుంది. ఆధార్ వివరాలు తప్పనిసరి కాదని ఇం దులో స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే లాంటి ప్రశ్నలనే ప్రభుత్వం ఇందులో పొందుపరిచింది.గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్రంలోని కోటి గృహాలు, 3.68 కోట్ల జనాభాకు సంబంధించి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరించింది. అప్పటి సర్వేలో 8 అంశాలకు సంబంధించి 94 ప్రశ్నలకు సమాధానాలు సేకరించింది. గతంలో నిర్వహించిన సర్వేలో ఆ ధార్ వివరాల నమోదు తప్పనిసరి చేయగా ప్రస్తుత కులగణన సర్వేలో దీనిని ఐచ్ఛికమని పేర్కొన్నారు.నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ సర్వేను ఈనెల 30లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించనున్నారు. ప్రతి 150 ఇం డ్లకు, 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక పర్యవేక్షణ అధికారిని ప్రభుత్వం నియమించింది. ఇక గ్రామ,

మిగతా 2లో

# అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకే కుల గణన : సీఎం రేవంత్



- కులగణన సర్వేను తమ ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్న సీఎం
- కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ ఆలోచన అని వెల్లడి
- 2025 జనగణనలో ఈ కులగణనను పరిగణలోకి తీసుకోవాలన్న సీఎం

హైదరాబాద్: అందరికీ సమాన సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కులగణన సర్వేను ప్రభుత్వం బాధ్యతగా పరిగణిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. బోయినపల్లిలోని ఐడియాలజీ సెంటర్లో నిర్వహించిన కులగణన సంప్రదింపుల సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ%తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, అందుకు కులగణన ప్రక్రియే నిదర్శనమన్నారు. కాగా, కుల గణన సర్వే కోసం.. పౌర సమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ నేరుగా రావడం గొప్ప విషయమన్నారు. ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు.కులగణన సర్వేకు ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. కుల గణన పూర్తి చేసి రాష్ట్రంలోని బీసీలకు దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న కుల గణనను 2025 జనాభా గణనలో పరిగణనలోకి తీసుకోవాలని వేదికపై తీర్మానం చేశారు.మనది రైజింగ్ తెలంగాణ... కాబట్టి దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బోయినపల్లి గాంధీ తత్వ చింతన కేంద్రంలో కులగణనపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కులగణన సర్వేను ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు.కులగణనపై తమ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే ప్రథమ కర్తవ్యమన్నారు. కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. కులగణనను త్వరితగతిన పూర్తి చేసి బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లను అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కులగణనను 2025 జనగణనలో పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఈ వేదిక పైనే తీర్మానం చేస్తున్నామన్నారు. కులగణనపై పౌర సమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ హైదరాబాద్ రావడం గొప్ప విషయమన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ,



# బిఆర్‌ఎస్ హాయంలోనే వందలాది విద్యార్థుల అస్వస్థత కేసులు

- వాంకిడి ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం ఆపాలి
- హరీష్ రావు ఆరోపణలను ఖండించిన మంత్రి సీతక్క

హైదరాబాద్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలోనే ఎంతో మంది విద్యార్థుల అస్వస్థతకు సంబంధించి వందలాది కేసులు వెలుగు చూశాయని, సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా ఎంతో మంది విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ఆనాటి కేసులు తలచుకుంటే హైకోర్టు విచారణ చేసేంత స్థాయిలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై రాజకీయాలు చేయడం మానుకోవాలని, మెరుగైన చికిత్స అందిస్తున్నామని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తమ ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం ఇకనైనా ఆపాలని ఆమె బిఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుకు సూచించారు. ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం బారిన పడిన విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోలేదన్న హరీష్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఫుడ్ పాయిజన్ ఘటన జరిగిన వెంటనే తమ ప్రభుత్వం తక్షణం స్పందించిందని మంత్రి సీతక్క తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం ప్రభుత్వం అందించిందని గుర్తు చేసారు. తానే స్వయంగా ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఓ పీవో ఖుష్బూ గుప్తా లతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు ఎలాంటి అపాయం జరగకుండా తగు చర్యలు చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. మహారాష్ట్ర పర్యటనలో ఉన్న సీతక్క ఇలాంటి ఘటనలు జరగకుండా హెల్త్ మానిటరింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆ ప్రకటనలో సీతక్క తెలిపారు.

# వరి దిగుబడిలో నయా రికార్డు

**-150లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకోనున్న దిగుబడి -10 నెలల్లో 11,537.40కోట్ల రుణభారం మాఫీ -ధాన్యం కొనుగోలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి -రైస్‌మిల్లర్లు సహకరించాలి పార్టీ నేతలతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



హైదరాబాద్: వరి దిగుబడిలో తెలంగాణ రికార్డు సృష్టిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. యావత్ భారత దేశంలోనే రికార్డ్ స్థాయిలో ధా న్యం దిగుబడి వచ్చిన సందర్భం ముందెన్నడూ లే దని ఆయన స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొన్నం ప్రభాకర్‌లతో పాటు లోకసభ, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులతో మం త్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరా వు రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పౌర సరఫరాల ము ఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 150 లక్షల ధాన్యం దిగుబడి ఉండవచ్చని ప్రభుత్వం అంచనా వేస్తుందన్నారు. 60.80 లక్షల ఎకరాల్లో ప్రభుత్వం

మిగతా 2లో

# యోగి సర్కార్ కు సుప్రీం కోర్టు ఝలక్

- మదర్సా ఎడ్యుకేషన్ చట్టం రద్దు చెల్లదు
- ఆ చట్టం రాజ్యాంగా బద్దమేనంటూ తీర్పు
- ఆ చట్టాన్ని రద్దు చేయడం తగదు
- అన్ని మదర్సాలను ఒకే గాట కట్టవద్దు



2

# రాజకీయాలకు శరద్ పవార్ గుడ్‌బై?



**-బారామతిలో సూచన ప్రాయంగా తెలిపిన ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ -ఇక ఎన్నికల్లో పోటీ చేయబోను యువ తరాన్ని ప్రోత్సహిస్తుంటా 4 సార్లు మహారాష్ట్ర సిఎంగా వ్యవహరించిన శరద్ పవార్**

బారామతి : ఆరు దశాబ్దాల పాటు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించిన ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్ తన రిటైర్‌మెంట్‌ను మంగళవారం సూచనప్రాయంగా తెలియజేశారు. ఇక ముందు ఏ ఎన్నికల్లోను తాను పోటీ చేయబోనని, యువ తరాన్ని తీర్చిదిద్దడం కోసం పాటుపడతానని పవార్ ప్రకటించారు. తాను 'ఎక్కడో ఒక చోట ఆగిపోవలసి

మిగతా 2లో

# ట్రంప్, హారిస్ మధ్య తీవ్ర పోటీ

- భారీసంఖ్యలో ఓటేసిన అమెరికన్లు
- ఇద్దరివైపూ సర్వేల మొగ్గు స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్‌దే ఆధిక్యం డిక్స్‌విల్లేనాచ్‌లో
- తొలిఫలితం టై పూర్తి ఫలితాల వెల్లడికి రెండు,మూడు రోజులు పట్టే అవకాశం



వాషింగ్టన్ : అమెరికాలో తదుపరి అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు పోలింగ్ ప్రక్రియ ఊపందుకుంది. దేశంలో నమోదిత ఓటర్లు 16.14 కోట్లు కాగా, వారిలో ఇప్పటికే సగం మం దికి పైగా (8.2కోట్లు) ముందస్తు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగతా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. పలు చోట్ల భారీ క్యూ లైన్లు దర్శనమిస్తున్నాయి. అ మెరికాలో ఆయా కాలమానాల ప్రకారం ఓటింగ్ ప్రక్రియ మొదలైంది. కొన్ని రాష్ట్రాల్లో ఉదయం 6గంటలకే మొదలవ్వగా మరికొన్ని రాష్ట్రాల్లో 8గంటలకు ప్రారంభమైంది. మరోవైపు అధ్యక్ష పదవి కోసం డెమోక్రాట్ల అభ్యర్థి కమలా హారిస్, రిపబ్లికన్ల తరపున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలో ఉన్నారు.ఇద్దరి నడుమ పోరు హోరాహోరీగా సాగుతున్నట్లు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. సర్వేలు కూడా ఆఖరి గంట వరకు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఇరువురు ప్రచారాన్ని హోరెత్తించారు. ముఖ్యంగా ఎన్నికల ఫలితాల్లో కీలక పాత్ర పోషించనున్న స్వింగ్ రాష్ట్రాలపైనే ఇద్దరూ దృష్టి కేంద్రీకరించారు. చివరిదశలో పెన్సిల్వేనియాలో కమలా హా రిస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇదిలావుండగా 'ది హిల్' సర్వే ప్రకారం హారిస్ వైపు 48శాతం మొగ్గు కనపడుతుండగా.. ట్రంప్ వైపు 48.7శాతం మంది ఉన్నట్లు తేల్చింది. అదే విధంగా

మిగతా 2లో

# నేటి నుంచి కులగణన

మండల, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులు సైతం ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. ఒక్కో ఉపాధ్యాయుడు ప్రతిరోజు 5 నుంచి 7 ఇళ్లను సందర్శించనున్నా రు. ఈ నేపథ్యంలోనే ఎన్యుమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు, ఇతర సిబ్బందికి పారితోషకం చెల్లించనున్నట్లు ప్ర భుత్వం ప్రకటించింది. అయితే సర్వే జరిగే ప్రతి గ్రామంలో ముందు గా డప్పు చాటింపు వేయించాలని, సర్వే నిర్వహించే సమయంలో కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో తిరిగి తనిఖీలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. సర్వే నిర్వహణకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆరు జోన్లుగా విభజించి 28 వేల మంది ఎన్యుమరేటర్‌లను ప్రభుత్వం నియమించింది. సర్వే నిర్వహణకు ఎంపిక చేసిన వారికి ఇప్పటికే శిక్షణ ఇచ్చింది.

## అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకే కుల గణన : సీఎం రేవంత్



ఉపాధి కల్పనకు కులగణన సర్వే కీలకమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు. కులగణనలో కొన్ని పొరపాట్లు జరిగే అవకాశం లేకపోలేదని అయినప్పటికి వాటిని సరిదిద్దుతామని రాహుల్ స్పష్టం చేశారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలన్నది ఏదో మూలన కూర్చొని అధికారులు (బ్యూరోక్రాట్స్) నిర్ణయించకూడదని, ఆ ప్రశ్నలను సామాన్యుల నుంచే రావాలని ఆయన సూచించారు.
హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో (గాంధీతత్వ చింతన కేంద్రంలో) టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కులగణనపై పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రాహుల్‌గాంధీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేశవ్యాప్తంగా కులగణన జరగాలని తాను పిలుపునిచ్చినప్పుడు ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి నాయకులు విమర్శించారని కులగణన జరిగితే వాస్తవాలు బయటకు ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మేధావులు, బిసి సంఘాల నాయకులతో ముఖాముఖీ మాట్లాడారు. దేశంలో కులవివక్ష ఉందన్నది అక్షరాల నిజం అని రాహుల్ పేర్కొన్నారు. కులం విషయంలో ఓ విజన్‌తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా కులగణన చేపడుతామని రాహుల్ గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వే గురించి తాను సంతోషిస్తున్నానని కులగణన విషయంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ కానుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.దేశసంపదను సమానంగా పంచాలంటే దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకమని రాహుల్ పేర్కొన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో రాహుల్ వివరించారు. తాను ఈ మాట అన్నప్పుడు దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోడీ అంటున్నారని, వాస్తవాలు ప్రజలకు తెలియాలనుకోవడం దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కులగణన సర్వే ద్వారా కులాల లెక్క తెల్చవచ్చని, దేశవ్యాప్తంగా కులగణనపై పార్లమెంట్ చర్చపెట్టింది తానేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఏ వ్యవస్థలో ఏ వర్గం ఎంత ఉందో కనుక్కోవాలని, నిజం బయటకు రావొద్దని కొందరు కులగణనను వ్యతిరేకిస్తున్నారన్నారు.తన స్నేహితుల్లో చాలామంది అగ్ర కులాల వారు ఉన్నారని, దేశంలో కులగణన ఎక్కడుందని తనను ప్రశ్నిస్తుంటారని ఆయన పేర్కొన్నారు. కానీ, వారు కనిపించకపోవచ్చు అదే దేశంలో అతి పెద్ద సమస్య అని ఆయన తెలిపారు. ఇది ఒక రంగానికే పరిమితం కాలేదని, అంతర్లీనంగా అన్ని రంగాల్లో వేళ్లూనుకుపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ, న్యాయవ్యవస్థలు కూడా ఈ కులవివక్షకు మినహాయింపు కాదన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో ఎంతమంది దళితులు, ఆదివాసీలు, ఓబిసిలు, మైనార్టీలు పనిచేస్తున్నారో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, దేశసంపద జనాభా నిష్పత్తి ప్రకారం అందాలంటే కులగణన జరగాల్సిన అవసరం తప్పదని రాహుల్ పేర్కొన్నారు.టైటానిక్ పడవను తయారు చేసిన వాళ్లు ఈ పడవ ప్రపంచంలోనే అత్యంత పెద్దది, ఇది ఎన్నటికీ మునిగిపోదు అనుకున్నారు. కానీ, సముద్రంలో ఒక మంచు కొండను ఢీకొని 20 నిమిషాల్లో మునిగిపోయిందని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఎందుకు అంటే సముద్రంలో ఆ మంచుకొండ 10 శాతం మాత్రమే బయటకు కనిపించిందని, మిగతా 90 శాతం సముద్రగర్భంలో ఉండడంతో దానిని గుర్తించకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. దేశంలో కులవివక్షత, అంటరానితనం అనేది బయటకు కనిపించనంత ప్రమాదకరమని ఆయన అన్నారు. అలాగే నేడు సమాజంలో కుల వివక్ష లోతుగా, బలంగా ఉందని, దేశంలో కుల వివక్ష అనుభవించే వాళ్లకు ఆ బాధ తెలుస్తుందని రాహుల్ వాపోయారు.కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. కుల వివక్షత వల్ల ఎంత ఇబ్బంది ఉంటుందో అర్థం చేసుకోగలనని, దేశం ఆర్థికంగా ఎదగాలంటే దానిని నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కులగణనను ఎక్స్‌రేతో పోల్చుతానని రాహుల్ అభివర్ణించారు. ఈ సెన్సెస్ ద్వారా దళితులు, ఓబిసిలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మేధావులు, ప్రొఫెసర్లు కులగణనపై మాట్లాడి సూచనలు చేశారు. ప్రొఫెసర్లు చెప్పిన విషయాలను రాహుల్ గాంధీ స్వయంగా నోట్ చేసుకున్నారు.రాష్ట్రంలో కులగణనను ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు సామాన్యుల నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్‌గాంధీ నేరుగా రాష్ట్రానికి రావడం గొప్ప విషయమన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతో రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చారని, మాటలు కాదు, చేతలతో చూపాలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. కులగణన విషయంలో రాహుల్‌కు ఇచ్చిన మాట నెరవేర్చడమే తమ కర్తవ్యమని సిఎం పేర్కొన్నారు. కులగణన మాటల్లో కాదు చేతల్లో చూపాలన్నదే ఆయన ఆలోచన అని సిఎం తెలిపారు.ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. బిసిలకు అందాల్సిన రిజర్వేషన్లు కులగణనతో అందిస్తామని సిఎం స్పష్టం చేశారు. 2025లో చేపట్టబోయే జనగణనలో కులగణనను కూడా పరిగణలోకి తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.
భారత్ జోడో యాత్ర ఎంతోమందిని కదిలించిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేస్తున్నామని, ఇందిరాగాంధీ 'గరీబ్ హఠావో' అనే నినాదంతో చరిత్రలో నిలిచారని సిఎం గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో కులగణన చారిత్రాత్మకం కాబోతోందని, రాహుల్ గాంధీ నేతలకు మాట ఇస్తే అది శాసనమని రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణనపై ముందుకెళ్తున్నామని, కులగణన చేసి తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలవబోతోందని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని రాహుల్ గాంధీ అడుగు ముందుకు వేశారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే మన కర్తవ్యమని సిఎం రేవంత్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో 31,383 మంది మెయిన్స్‌కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు- 3,076 (9.8 శాతం), ఈడబ్ల్యూఎస్- 2,774 (8.8 శాతం), ఓబిసిలు-17,921 (57.11 శాతం), ఎస్సీలు-4,828 (15.3 శాతం), ఎస్టీలు -2,783 (8.8 శాతం) అని సిఎం రేవంత్ తెలిపారు. ఇది తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మనది రైజింగ్ తెలంగాణ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. కులగణనను పూర్తి చేసి బిసిలకు న్యాయంగా అందాల్సిన రిజర్వేషన్లు అందిస్తామని సిఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు.సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో రాహుల్ ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కులగణన చేపడతామని ఆయన ప్రకటించారని, ఆయన ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేపడుతున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని వెనక్కి పోలేదని ఆయన అన్నారు. రాజ్యాంగ ప్రవేశికను అమలు పరచడం, ప్రవేశికలో అన్ని ఆచరణలో పెడతామన్నారు. కులగణనపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామని, ఆ తీర్మానం ఆధారంగా జీఓ విడుదల చేశామని, నేటి నుంచి కులగణను ప్రారంభిస్తున్నామని తెలియజేసేందుకు వర్షం వ్యక్తం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు ధన్యవాదాలు తెలిపారు.నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించిన సందర్భంలో కులగణన చేపడుతామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఆ హామీ నెరవేర్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందన్నారు. కులగణన చేస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేస్తున్నామని ఆయన అన్నారు. కులగణన కోసం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఫీల్డ్ స్టడీ చేశామని, లోకల్ బాడీ ఎన్నికల్లో జనాభా లెక్కల ప్రకారం బిసిల రిజర్వేషన్ పెంచుతున్నామని, బిసి రిజర్వేషన్లు కోసం కోర్ట్ డెడికేటెడ్ బిసి కమిషన్ వేయాలని సూచిస్తే వెంటనే వేశామని, ప్రభుత్వానికి బిసిల అభ్యున్నతి, సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం బేగంపేట్‌లోని విమానాశ్రయానికి రాహుల్ గాంధీ చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయానికి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. సిటీలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో సందడి నెలకొంది. ఈ సమావేశానికి మేధావులు, ప్రొఫెసర్లు, వివిధ రంగాలకు చెందిన వారు దాదాపు 400 మంది దాకా హాజరయ్యారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు

# వరి దిగుబడిలో నయా రికార్డు

అంచనా వేస్తు న్న దిగుబడిలో 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉందన్నారు. అం దులో 47 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలుగా,44 లక్షలు దొడ్డు రకం ఉంటాయన్నారు. ఖరీఫ్ నుండి సన్నాలకు బోనస్‌గా క్వింటా ఒక్కింటికి 500 రూ పాయలు ప్రకటించిన నేపథ్యంలో రైతులు సన్నాల వైపు మొగ్గు చూపారన్నారు. దిగుబడిలో సన్నాలు 47 లక్షల అంచనాయే ఇందుకు నిదర్శనమన్నా రు. ఈ మొత్తం కొనుగోలుకు గాను 30 వేల కోట్లు అవుతుందన్నారు.ప్రభుత్వం ఇప్పటికే 20వేల కో ట్లు విడుదల చేసిందని ఆయన తెలిపారు. పరిస్థితులను బట్టి అప్పటికప్పుడు అదనంగా నిధులు విడుదల చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు విషయంలో అధికారు లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించా రు. అదే సమయంలో రైతులు అయోమయంలో పడకుండా ప్రజా ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగంలో అవగాహన కల్పించాలని మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజాప్రతినిధులకు సూచించారు. కొనుగోలులో ఎక్కడా రాజీ పడేది లేదని, ముమ్మాటికీ ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని, రై తులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన చెప్పారు. అత్యధికంగా రికార్డు స్థాయిలో పంట దిగుబడి ఆయిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు అనేది ప్రభుత్వానికి పరీక్షా కాలమని, ఇం దులో ప్రజాప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కా వాలని ఆయన కోరారు. ప్రజాప్రతినిధులు ఏమరుపాటుతో వ్యవహరించి ఎక్కడికక్కడ ధాన్యం కొ నుగోళ్లు పకడ్బందీగా జరిగేలా చూడాలని ఆయన చెప్పారు. ప్రభుత్వానికి ఎక్కడా అప్రతిష్ట రాకుండా చూడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజాప్రతినిధులను కోరారు.రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో 7572 కొనుగోలు కేం ద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.తెలంగాణ బియ్యానికి బీహార్, ప శ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో డిమాండ్ ఉందని ఆయన తెలిపారు. రెండు, మూడు బయటి దేశాలు కుడా తెలంగాణా బియ్యాన్ని దిగుమతి చేసుకునేందుకు ఆసక్తి కనపరుస్తున్నాయన్నారు. ధాన్యం కొనుగోలులో తాలు, తరుగుదల లేకుండా కొనుగోలు చే స్తున్నామన్నారు.
కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేర కే కొనుగోళ్లు జరుగుతున్నాయని, తేమ శాతంలో రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూ చించారు.ప్రకృతి విపత్తులతో అవాంతరాలు సంభవించిన పక్షంలో అధిగమించేందుకు అధికారుల ను సన్నద్ధం చేయాలని పౌర సరఫరాల శాఖా ము ఖ్య కార్యదర్శి డి.ఎస్ చౌహాన్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అటువంటి సందర్భం లో ఉపేక్షిస్తే సహించేది లేదన్నారు. సిఎంఆర్ బి య్యం మిల్లింగ్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సన్నాలకు 10 నుంచి 50 రూపాయలు,దొడ్డు రకానికి 10 నుంచి 40 రూపాయలకు పెంచామన్నారు.

# ట్రంప్, హారిస్ మధ్య తీవ్ర పోటీ

స్వింగ్ స్టేట్స్‌లో నాలుగింట ట్రంప్ ఆధిపత్యాన్ని చాటుతున్నారని మరో సర్వే వెల్లడించింది.మిగతా మూడింటిలోని రెండు రాష్ట్రాలు హారిస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు ఆ సర్వే పేర్కొంది. కాగా పోలింగ్ గురు 'ఫైవ్ థర్టీ యై ట్' మాత్రం గురువారం అర్ధరాత్రి తరువాత సర్వే ఫలితాలు ప్రకటించింది. ముందు రోజు వరకు ట్రంప్ ఆధిక్యంలో ఉన్న చోట కమల క్రమంగా పుంజుకున్నట్లు తెలిపింది. హారిస్ గె లుపునకు 50.2శాతం అవకాశాలున్నాయని వివరించింది. యాహూ న్యూస్ ఇద్దరికీ 47శాతం గెలుపు అవకాశాలున్నట్లు వెల్లడించింది. పిబిఎస్ న్యూస్‌మారిస్ట్ న్యూస్ కమల తదుపరి అధ్యక్షురాలని తేల్చింది. ఎకానమిస్ట్‌యూగవ్ హా రిస్‌కు 3శాతం ఆధిక్యాన్ని కట్టబెట్టింది. కాగా మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో 270 సాధించిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. కమల విజయం సాధిస్తే అమెరికా అధ్యక్ష పీఠాన్ని అ ధిరోహించనున్న తొలి మహిళగా చరిత్ర సృష్టిస్తారు.లేదంటే మరోసారి ట్రంప్‌వైపే అమెరికన్లు మొగ్గు చూపుతారా అన్నది యావత్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఇక పోలింగ్ ప్రారంభమైన కొన్ని గంటలకే అమెరికాలోని ఓ చిన్న కౌంటీలో కౌంటింగ్ కూడా పూర్తయింది. న్యూహ్యాంప్‌షైర్ రాష్ట్రంలోని డిక్స్‌విల్లే నాచ్‌లో తొలి ఫలితం వెల్లడైంది. అక్కడ మొత్తం ఆరుగురు ఓటర్లు ఉం డగా, డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్‌కు మూడు, రిపబ్లికన్ అభ్యర్థి డొ నాల్డ్ ట్రంప్‌కు మూడు ఓట్లు వచ్చాయి. 2020లో మాత్రం డెమోక్రటిక్ అభ్యర్థి జోబైడెన్ వైపు డిక్స్‌విల్లే నాచ్ ఓటర్లు మొగ్గు చూపారు. ఆ ఎన్నికల్లో ఆయనే విజయం సాధించడం విశేషం. డిక్స్‌విల్లే నాచ్ అమెరికాకెనడా సరిహద్దులో ప్రదేశం. ఇక్కడ ప్రస్తుతం ఆరుగురు ఓటర్లు మాత్రమే ఉండగా, నలుగురు రిపబ్లికన్ పార్టీ తరఫున నమోదు చేసుకున్నవారు. మ రో ఇద్దరు మాత్రం ఏ పార్టీ తరఫున నమోదు చేసుకోలేదు. ఎలక్షన్ డే మొ దలైన తర్వాత వీరంతా స్థానిక పోలింగ్ కేంద్రం వద్ద జాతీయ గీతాన్ని ఆలపించాక ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందరూ ఓటేసిన 15 నిమిషాల తరువాత ఫలితాలు ప్రకటించారు.సుమారు రెండు మాసాల పాటు ఎన్నికల ప్రచారంలో ట్రంప్, హారిస్ బిజీబిజీగా గడిపారు. ఆఖరి రోజు మాత్రం ట్రంప్ ఫ్లోరిడాలో ఓటు వేస్తారు. ఆ తర్వాత దగ్గర్లోని మార్‌ఎలాగో ఎస్టేట్‌లో విశ్రాంతి తీసుకోనున్నారని సమాచారం. అనంతరం విందులో పాల్గొననున్నారు. హారిస్ ఇప్పటికే ఓటు హక్కు వినియోగించుకున్నారు. సొంత రాష్ట్రం కాలిఫోర్నియాలో ఇ మెయిల్ ద్వారా ఆమె ఓటు వేశారు. హార్వర్డ్ వర్శిటీ పూర్వ విద్యార్థి అయిన ఆమె విశ్వవిద్యాలయంలో జరిగే ఓ కార్యక్రమానికి హాజరుకానున్నారు.ఎన్నికల ఫలితాలు ప్రతికూలంగా వస్తే న్యాయపరమైన పోరాటానికి కూడా ట్రంప్ ముందుగానే ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది. అందుకోసం 5వేల మంది న్యాయవాదులను నియమించుకునారు. ఓట్ల లెక్కింపు పర్యవేక్ష, అవకతవకలపై పరిస్థితులను బట్టి న్యాయస్థానాలను ఆశ్రయించాలని భారీ ఎత్తున లాయర్లను అందుబాటులో ఉంచుకున్నట్లు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల ఫలితాలపై కూడా ట్రంప్ పెద్ద ఎత్తున ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే.
ట్రంప్, కమల నడుమ హోరాహోరీ ఎన్నికల పోరు జరుగుతున్న నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికల ఫలితాలపైనే ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. పోలింగ్ ముగిసిన వెంటనే భారత కాలమానం ప్రకారం బుధవారంనాడు ఉదయం 4గంటల నుంచే కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుంది. తుది ఫలితాలు కొంత ఆలస్యంగా వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు అమెరికాలో పోలింగ్ ముగిసిన వెంటనే గంటల వ్యవధిలోనే ఫలితాల సరళి, తుది ఫలితాలు వెలువడేవి.క్రమంగా అభ్యర్థుల నడుమ హోరాహోరీ పోరు నడుస్తున్న నేపథ్యంలో కౌంటింగ్ కూడా కొంత క్లిష్టంగా మారింది. విజేతల నడుమ స్వల్ప తేడాల కారణంగా రీకౌంటింగ్ జరపాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. దీనితో పాటు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో కాలమానం కారణంగా కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రక్రియలో కూడా తేడాలు ఉంటున్నాయి. తుది ఫలితం వెలువడేందుకు ఈసారి రెండు నుంచి మూడు రోజులు పట్టే అవకాశం లేకపోలేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. స్వింగ్ స్టేట్స్ విజేతను తేల్చే పరిస్థితి స్పష్టమైతే ఓట్ల లెక్కింపు మరింత ఉత్కంఠకు దారితీయనుంది. కాగా 2020 ఏడాదిలో ఎన్నికలు నవంబర్ 3న జరుగగా.. విజేతగా జో బైడెన్‌ను నవంబర్ 7న ప్రకటించాల్సి వచ్చింది. అంటే కౌంటింగ్ ప్రక్రియ ముగియడానికి కనీసం నాలుగు రోజులు పట్టింది.

## రాజకీయాలకు శరద్ పవార్ గుడ్‌బై?

ఉంటుంది' అని 83 ఏళ్ల పవార్ చెప్పారు. రాజకీయాలలో నుంచి తప్పుకునే ముందు మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు తన ఆఖరి పోరాట క్షేత్రం కాగలదని ఆయన సూచించారు.
తన మనుమడు యుగేంద్ర పవార్ తరఫున ప్రచారం సందర్భంగా బారామతిలో ఒక సమావేశంలో శరద్ పవార్ ప్రసంగిస్తూ, 'నేను అధికారంలో లేను. రాజ్యసభలో కచ్చితంగా ఉన్నాను. ఇంకా ఒకటిన్నర ఏడాది మిగిలి ఉంది. అయితే, ఒకటిన్నర సంవత్సరాల తరువాత రాజ్యసభకు తిరిగి వెళ్లాలా లేదా అన్నది గాను ఆలోచించవలసి ఉంటుంది. లోక్‌సభకు పోటీ చేయబోను. ఏ ఎన్నికల్లోను పోటీ చేయబోను' అని చెప్పారు. 1967లో బారామతి నుంచి తొలిసారి ఎంఎల్‌ఎ అయినప్పటి నుంచి 57 ఏళ్ల ఎన్నికల రాజకీయాల్లో ఓటమి ఎరగని శరద్ పవార్ ప్రజల కోసం తాను పని చేస్తూనే ఉంటానని తెలియజేశారు.
తన సిద్ధాంతం గురించి కూడా ఆయన వివరించారు. 'నేను 14 సార్లు పోటీ చేశాను. మీరు (ప్రజలు) నన్ను కనీసం ఒక్కసారి కూడా ఇంటికి పంపించలేదు. మీరు నన్ను ప్రతిసారి ఎన్నుకున్నారు. కానీ, నేను ఎక్కడో ఒక చోట ఆగిపోవలసి ఉంటుంది%ఽ% నేను కొత్త తరాన్ని ముందుకు తీసుకుపోవలసి ఉంటుంది. ఆ సిద్ధాంతంతోనే పని చేస్తున్నాను. సామాజిక కార్యక్రమాలను నేను వదలివేశానని దీని అర్థం కాదు. కానీ నేను అధికారం కోరుకోవడం లేదు. నేనే ప్రజల కోసం సేవ, కృషి కొనసాగిస్తాను' అని పవార్ తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల్లో అభిమానులు కలిగిన రాజకీయ నిష్ణాతుడైన పవార్ నాలుగు పర్యాయాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.
ఆయన యుపిఎ హయాంలో కేంద్రంలో కీలకమైన రక్షణ, వ్యవసాయ శాఖలు నిర్వహించారు. పవార్ 1999లో ఎన్‌సిపిని ఏర్పాటు చేశారు. ఆయన సోదరుని కుమారుడు అజిత్ పవార్ వేరే వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నప్పుడు 2023లో పార్టీ చీలిపోయింది. ఒక ఏడాది క్రితం మరాఠా దిగ్గజం రిటైర్‌మెంట్ వదంతులను ఖండించారు. తాను 'అలసి పోలేదు, రిటైర్ కాలేదు' అని ఆయన స్పష్టం చేశారు. వయస్సు రీత్యా శరద్ పవార్ క్రియాశీల రాజకీయాల నుంచి విరమించుకోవాలన్న అజిత్ పవార్ సూచనకు ఆయన ఆవిధంగా స్పందించారు.

## యోగి సర్కార్ కు సుప్రీం కోర్టు ఝలక్

న్యూఢిల్లీ - ఉత్తరప్రదేశ్ మదర్సా ఎడ్యుకేషన్ బోర్డు చట్టం 2004 రాజ్యాంగబద్ధమేనంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం నేడు తన తీర్పును వెలువరించింది. ఈ చట్టాన్ని రద్దు చేస్తూ ముందుగా యుపి సర్కార్ ఒక జీవో విడుదల చేసింది.. దీనిపై యుపిలోని మదర్సా ల కమిటీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించింది.. దీనిపై ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. దీనిపై యుపిలోని మదర్సా ల కమిటీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది.. అనంతరం నేడు తీర్పు ఇస్తూ, అలహాబాద్ హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది.%యూపీ మదర్సా చట్టంలోని నిబంధనలన్నీ ప్రాథమిక హక్కులను , రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించవని సీజేఐ అన్నారు . మదర్సాలలో నిర్దేశించిన విద్యా ప్రమాణాలను ప్రమాణీకరించడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం అని సుప్రీంకోర్టు పేర్కొంది. మదర్సాల రోజువారీ పనితీరులో మదర్సా చట్టం జోక్యం చేసుకోదన్నారు. ఇది ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మైనారిటీల హక్కులను పరిరక్షించడం లక్ష్యంగా పెట్టుకుందని తన తీర్పులో తేల్చి చెప్పింది. . ఇంకా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా, వారి మంచి జీవనాన్ని పొందేలా చూడాలనే రాష్ట్ర సానుకూల బాధ్యతకు అనుగుణంగా ఉందని తేల్చేసింది. మదర్సాలలో విద్యా ప్రమాణాలను క్రమబద్ధీకరించేటప్పుడు, విద్యాసంస్థలను స్థాపించి.. నిర్వహించే మైనారిటీ కమ్యూనిటీ హక్కును రాష్ట్రం ఉల్లంఘించదని సుప్రీంకోర్టు పేర్కొంది.

## ప్రైవేట్ ఆస్తులపై ప్రభుత్వాలకు పరిమిత హక్కులు



న్యూఢిల్లీ :ప్రైవేట్ ఆస్తులపై ప్రభుత్వహక్కుల పరిధి ఎంతవరకు అనే అంశంపై సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు వెలువరించిం ది. అన్ని ప్రైవేట్ ఆస్తులపై రాష్ట్రప్రభుత్వాలకు హక్కులు ఉండబోవని అత్యున్నత న్యాయస్థా నం తేల్చి చెప్పింది. ఉమ్మడి ప్రయోజనాల కోసం పంపిణీ చేసేందుకు గాను అన్ని ప్రై వే ట్ ఆస్తులను స్వాధీనం చేసుకోజాలవని స్ప ష్టం చేసింది.ఈమేరకు రాజ్యాంగంప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకు హక్కులు లేవని స్ప ష్టం చేసింది. ఈమేరకు 9 మంది జడ్జీలతో కూడి న ధర్మాసనం 8:1 మెజారిటీతో ఈ తీ ర్పు ఇ చ్చింది. కొన్ని కేసుల్లో మాత్రం మినహాయిం పు ఉంటుందని స్పష్టం చేసింది. ఈ కీలక తీర్పును సిజెఐ డివై చంద్రచూడ్ ప్రకటించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బీ) ప్రకారం ప్రైవేట్ యాజమాన్యం లోని అన్ని వనరులను రాష్ట్రం స్వాధీనం చేసుకునే హక్కు లేదన్నారు. ఈమేరకు గతంలో జస్టిస్ కృష్ణయ్యర్ ఇ చ్చిన తీర్పును మెజారిటీ తీర్పు తోసిపుచ్చింది. ఆర్టికల్ 39(బీ) ప్రకారం ప్రైవేట్ ఆస్తులను సమాజ ముఖ్య వనరులుగా పరిగణించవచ్చా? పంపిణీ కోసం ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకోవచ్చా? అనే న్యాయపరమైన ప్రశ్నలపై సీజే చం ద్రచూడ్‌తోపాటు మరో ఏడుగురు న్యాయమూర్తులు అనుకూలంగా తీర్పు ఇచ్చా రు. ఉమ్మడి ప్రయోజనాల కోసం రాష్ట్రాలు అన్ని ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చే సుకోవచ్చంటూ గతంలో వెలువడిన అన్ని తీర్పులను జడ్జీలు తోసిపుచ్చారు." ఏ ప్రైవేట్ ఆస్తి సమాజ వనరు కాదు.. అన్ని ప్రైవేట్ ఆస్తులూ సమాజ వనరులే. ఈ రెండూ పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్ర యోజనాలను దృష్టిలో ఉంచుకుని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడింది." 1950లో దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయీకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేట్ పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొ త్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అనుగుణంగా ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి. "అని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీని పై తీర్పు వెలువరించింది. అలాగే కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ " చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతు లు మాత్రం పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొ లగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది. నిర్బంధ స్వాధీనాలు, హ డావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగా లేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదు" అని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజా ప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

## కృష్ణయ్యర్‌పై సిజెఐ వ్యాఖ్య అవాంఛితం
## అలా చేసి ఉండాల్సింది కాదు
## సుప్రీం జడ్జీలు నాగరత్న, ధులియా

న్యూఢిల్లీ : జస్టిస్ కృష్ణయ్యర్ సిద్ధాంతం రాజ్యాంగం విస్తృత, సరళీకృత స్ఫూర్తికి 'అపచారం' చేసిందని ప్రైవేట్ ఆస్తులకు సంబంధించిన తన తీర్పులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) డివై చంద్రచూడ్ వ్యాఖ్యానించడం పట్ల సుప్రీం కోర్టు న్యాయమూర్తులు బివి నాగరత్న, సుధాంశు ధులియా మంగళవారం ఆక్షేపణ వ్యక్తం చేశారు. సిజెఐ అభిప్రాయాలు అవాంఛితమైనవి, అన్యాయమైనవని జస్టిస్ నాగరత్న పేర్కొనగా, జస్టిస్ ధులియా ఆ వ్యాఖ్యల పట్ల అసమ్మతి వ్యక్తం చేశారు.ఆయన విమర్శ పరుషమైనదని, అలా అని ఉండవలసింది కాదని జస్టిస్ ధులియా అన్నారు. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు హృషికేశ్ రాయ్, బివి నాగరత్న, సుధాంశు ధులియా, జెబి పార్దీవాలా, మనోజ్ మిశ్రా, రాజేశ్ బిందాల్, సతీష్ చంద్ర శర్మ, అగస్టీన్ జార్జి మసీహ్‌తో కూడిన తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం ఆ తీర్పును వెలువరించింది. రాజ్యాంగం 39 (బి) అధికరణం కింద పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రైవేట్ యాజమాన్యంలోని అన్ని ఆస్తులను సమీకరించవచ్చునని గతంలో జస్టిస్ అయ్యర్ ఇచ్చిన తీర్పును సిజెఐ ప్రకటించిన మెజారిటీ తీర్పు తోసిపుచ్చింది. బెంచ్ తరఫున తన కోసం, ఆరుగురు ఇతర జడ్జీల తరఫున సిజెఐ తీర్పు రాశారు.

## షాది ఖానా నిర్మాణం కోసం ప్రొసీడింగ్ కాపీ అందజేత



**ముధోల్ ( మన వెలుగు) నవంబర్ 05 :**ముధోల్ మండలంలోని తరోడా గ్రామంలో షాది ఖానా నిర్మాణం కోసం సుమారు 5 లక్షల రూపాయలు, కబ్రస్తాన్ యొక్క ప్రహరీ గోడ నిర్మాణంకు 2 లక్షల రూపాయల యొక్క ప్రొసీడింగ్ కాపీని ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ విఠల్ రెడ్డి అందజేశారు. నిధులు మంజూరు చేసినం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి-నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి మాజీ శాసనసభ్యులు జి. విట్టల్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు మహబూబ్ ఖాన్, ఆరిఫుద్దీన్, స్థానికులు మోహినుద్దీన్, యూనస్ ఖాన్, ఖజీమ్, ఖలీముల్లా ఖాన్, కుల సంఘ సోదరులు, తదితరులు ఉన్నారు.

## నేవీలో ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థికి సన్మానం



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 05 :** మండల కేంద్రమైన బాసరలోని నాగభూషణ విద్యాలయానికి సంబంధించిన పూర్వ విద్యార్థి రాథోడ్ సాయిప్రసాద్ ఇండియన్ నేవీ లో ఉద్యోగం సాధించడం జరిగింది. దింతో నాగభూషణ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు జారికొటే బాబురావు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థికి వ్యాసపురి కన్యకా పరమేశ్వరి ట్రస్టు ఇన్చార్జి సంతోష్ గాదేవార్ అభినందించారు. విద్యార్థి మాట్లాడుతూ తనకు చిన్నతనంలో విద్యాబు ద్దులు నేర్పిన ఉపాధ్యాయులను కలిసి కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మాట్లాడుతూ ఇండియన్ నేవీ లో ఉద్యోగం సాధించడం పాఠశాలకు గర్వ కారణమని విద్యార్థి జీవితంలో ముందు ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో పోలీసుల విస్తృత వాహనాల తనిఖీలు



**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 05 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి మండల కేంద్రంలో డీఎస్పీ ఉమా మహేశ్వర రావు ఆధ్వర్యంలో మంగళవారం విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా డిఎస్పీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ విస్తృత వాహన తనిఖీలు చేపట్టామని, గంజాయి, నాటుసారా, మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు ఈ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లుస్తున్నట్లు డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు.

## షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధం తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న మహిళ



**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 05 :**జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని 6వ వార్డులో నివాసం ఉంటున్న భోగే నవ్య ఇల్లు సోమవారం రాత్రి షాట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. విలువైన వస్తువులతో పాటు తన కూతురు చదువుకున్న సర్టిఫికెట్ లు కాలిపోయాయని మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది. ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని మహిళ ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.

# అనుమానాస్పందంగా మృతి చెందిన బాలుడికి న్యాయం చేయాలి

**అనుమానాస్పందంగా మృతి చెందిన బాలుడికి న్యాయం చేయాలి**

**14 సంవత్సరాల బాలుడు అనుమానాస్పదంగా మరణం**

**డిసిసి అధ్యక్షుడు కూచాడీ శ్రీహరి న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు**

**మృతుని కుటుంబనికి సంతాపం వ్యక్తం**



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 05 :**కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపులే పాఠశాలలో మంగళవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో 14 సంవత్సరాల బాలుడు అయాన్ (దిలావార్పూర్ మండలం లోలం గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి) మరణించ డం జరిగింది. ఈ విషాదకర సంఘటన గురించి తెలుసు కున్న నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీహరి రావు, బాలుడి మరణానికి సంబంధించి పూర్తి వివరాలను సేకరించాలని మరియు మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.శ్రీహరి రావు, బాలుడి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఈ ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవా లని ఆయన విజ్ఞప్తి చేశారు

# వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి**

**వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి**

**గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**ముధోల్ (మన వెలుగు ) నవంబర్ 05 :**రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారా వు పటేల్ అన్నారు. మంగళవారం ముధోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని చించాల-వెంకటాపూర్- విట్టోలి- బోరేగాం-వడ్తాల-చింతకుంట-కారేగాం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రైతుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. రైతులు తమ పంట ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తే వారికి ప్రభుత్వం ప్రకటిం చిన కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉంటుంది అన్నారు. అందువల్ల ప్రతి రైతు తమ పంట ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచిం చారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ ఛైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పాటిల్, ముధోల్ పిఏసీఎస్ డైరెక్టర్ సుదర్శన్, ముధోల్ తహసీల్దార్ శ్రీకాంత్, మాజీ జెడ్పిటిసి లు లక్ష్మి నర్సాగౌడ్, సావ్లి రమేష్, బిజెపి ముధోల్ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రోళ్ల రమేష్, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, కదం సంతోష్, లడ్డు పోతన్న, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, రైతులు, కార్యకర్తలు, తదితరులురులు పాల్గొన్నారు.

# పట్టబద్రులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి మరో 10 రోజుల గడువు పెంచాలి



**జిల్లా బీసీ సంక్షేమ సంఘం డిమాండ్.**

**జగిత్యాల టౌన్ ( మన వెలుగు ) నవంబర్ 05 :**పట్టబద్రులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి మరో 10 రోజుల గడువు పెంచాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ కోరారు. ఇంకా తమ ఓటు హక్కు నమోదు చేసుకోని వారు చాలా మంది ఉన్నారు. కాబట్టి వారు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి మరింత గడువు కావాలని కోరారు.పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ పట్టభద్రులను కోరారు. 2021 నాటికి లేదా అంతకు ముందు పట్టభద్రులై ఉన్నవారు పట్ట భద్రులు ఓటరు నమోదు చేసుకోవాలనుకునేవారు, అప్లికేషన్ తో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు అందజేస్తే, వారే ఆన్లైన్ లో ఎన్రోల్ చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని ముసిపట్ల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు అందరూ వినియో గించుకోవాలని కోరారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో లక్షలాదిమంది పట్టభద్రులు ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో వరకు 1.97 లక్షల మంది మాత్రమే ఓటర్లుగా తమ పేరును నమోదు చేయించుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో 1.07 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయ ణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజ, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సారంగాపూర్ ఎస్ఐ పై రిజిష్టరు పోస్ట్ లో ఎస్పీకి పిర్యాదు



RN067548598IN IVR:8278067548
RL JAGTIAL H.O <505327>
Counter No:1,05/11/2024,15:53
To:DIST SP,PS
PIN:505455, Pochampad Project Colony S.O
From:G LAXMAN,POLAS
Wt:15gms Ack Fee:3.00,REG=17.0
Amt:29.50,Tax:4.50,Amt.Paid:30.00(Cash)
<Track on www.indiapost.gov.in>

**గతంలో కూడా ఎస్ఐ దత్తాద్రిపై అవినీతి ఆరోపణలు**

**తన పొలాన్ని ట్రాక్టర్ తో తొక్కించి నిందితులతో**

**పాటు ట్రాక్టర్ పై కేసు నమోదు చేసిన ఎస్ఐ**

**కేసు నుండి నిందితులను. ట్రాక్టర్ ను తప్పించిన ఎస్సై దత్తాద్రి**

**దత్తాద్రిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని**

**రిజిష్టారు పోస్ట్ తో ఎస్పీకి బాధితుని ఫిర్యాదు**



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 05 :**సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన గొనె లక్ష్మణ్ స్వంత వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 556/421 యందు ఎకరంలో నాటు వేసిన పొలాన్ని ట్రాక్టర్ కేజీ వీల్ తో తొక్కించి ధ్వంసం చేశారని వోడ్నాల జగన్. కట్ల తిరుపతి. బక్కశెట్టి గంగాధర్. పల్లెపు గంగాధర్ లపై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తే. తను చేసిన పిర్యాదు పై కేసు కట్టకుండా మరొక పిర్యాదు వ్రాయించి నలుగురు నిందుతులకు, కట్ల తిరుపతి ఒక్కరి పై మాత్రమే కేసు నమోదు చేసి మిగతా ముగ్గురు నిందుతులను మరియు ట్రాక్టర్ ను సారంగాపూర్ మండల ఎస్ఐ దత్తాద్రి తప్పించా డని గొనె లక్ష్మణ్ ఆరోపించాడు. గతంలో జిల్లా ఎస్పీకి పిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోపోవడం తో మరల రిజిష్టరు పోస్ట్ ద్వారా జిల్లా ఎస్పీకి పిర్యాదు చేశానని లక్ష్మణ్ తెలిపారు. ఇప్పటికైనా తన పిర్యాదు పట్ల స్పందించి క్షేత్రస్తాయి విచారణకు అదేశాలు జారీ చేస్తూ మిగతా ముగ్గురు నిందుతులతో పాటు ట్రాక్టర్ పై కేసు నమోదు చేసి పోలీస్ శాఖ నిబంధనలను తుంగలో తొక్కిన ఎస్ఐ దత్తాద్రి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవా లని జిల్లా ఎస్పీని బాధితుడు గొనె లక్ష్మణ్ వేడుకుంటున్నాడు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 05 :**ఆశ్రమ హాస్టల్ మిల్స్ చార్జ్ పెంచినందుకు మండల కేంద్రమైన ముధోల్ ఆశ్రమ పాఠశాలలో ఈరోజు నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, రైతు నాయకులు మాజీ వార్డ్ మెంబర్ అజిస్, దిగంబర్, పతాంజలి కిషన్, సోషల్ మీడియా ఎస్.కె నజీమ్, తదితరాలు పాల్గొన్నారు

# పేపర్ కప్పులో టీ.. కాఫీ తాగుతారా? మీరు చదవాల్సిందే



**అమెరికా :** వేడి పానీయాల్ని ఇంట్లో తాగే సమయాల్లో గాజు కప్పులు లేదంటే పింగాణీ కప్పులు.. ఇదేమీ కాదనుకుంటే స్టీలు గ్లాసుల్ని వాడటం మామూలే. అయితే.. బయటకు వెళ్లినప్పుడు గతంలో మాదిరి గాజు.. స్టీల్ గ్లాసులు ఇవ్వట్లేదు. కారణం.. వాటిని సరిగా కడిగి అందించేందుకు పని వారు దొరకకపోవటం.. వారికి చెల్లించే డబ్బులు.. క్లీన్ చేసేందుకు అవసరమైన నీళ్ల వసతి తగ్గిపోవటంతో తేలిగ్గా ఉండే ప్లాస్టిక్ కప్పుల్ని వాడటం మొదలు పెట్టారు. ఆరోగ్యానికి ఏ మాత్రం క్షేమం కాదన్న వాదన బలంగా వినిపించిన నేపథ్యంలో ప్రభుత్వాలు సైతం కళ్లు తెరిచి.. వాటి స్థానే పేపర్ కప్పుల్ని వాడాలన్న ఆదేశాలు జారీ చేశాయి.

ప్లాస్టిక్ తో పోలిస్తే పేపర్ కప్పుల ధర అధికంగా ఉండటంతో చాలామంది వాటిని వాడేందుకు ఎక్కువ ఆసక్తి చూపలేదు. దీంతో.. ప్లాస్టిక్ కప్పుల మీద నిషేధం విధించిన తర్వాత పేపర్ కప్పుల వాడకం ఎక్కువైంది. ఇదంతా బాగానే ఉన్నా.. ఇప్పుడు వాడే పేపర్ కప్పులతోనూ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయన్న కొత్త విషయం బయటకు వచ్చింది. ఖగర్ పూర్ కు చెందిన ఐఐటీ ప్రొఫెసర్ సుధా గోయల్ చేసిన పరిశోధనలో.. 70-80 డిగ్రీల వేడి ఉన్న టీ.. కాఫీలను పేపర్ కప్పుల్లో పోస్తే.. దాని లోపల అతికించే మైక్రోప్లాస్టిక్ పొం కరిగిపోయి.. టీ.. కాఫీల్లో కరిగిపోతున్న విషయాన్ని గుర్తించారు.

అంటే.. వేడి.. వేడి టీ కాఫీ పేపర్ కప్ లో పోసిన తర్వాత పదిహేను నిమిషాల వ్యవధిలో మైక్రో ప్లాస్టిక్ పొర కరిగిన విషయాన్ని గుర్తించారు. 100 ఎంఎల్ గ్లాసులోని సన్నటి ప్లాస్టిక్ పొర నుంచి 25వేల మైక్రో ప్లాస్టిక్ కణాలు విడుదల చేసినట్లుగా గుర్తించారు. ఈ ప్లాస్టిక్ పొరలో ప్లాస్టిక్ అయాన్లు.. జింక్.. మాంగనీస్.. నికెల్.. కాపర్.. లెడ్.. కాడ్మియం.. క్రోమియం.. పల్లాడియం లాంటి భార లోహాలు ఉంటాయి. ఇటీవల కాలంలో పెరిగిన పేపర్ కప్పుల వినియోగంతో దేశంలో ఏడాదికి 2200 కోట్ల కప్పుల్ని వినియోగిస్తారు. ఇంత భారీగా వినియోగం ఉన్న వేళలో.. దాని కారణంగా ఏ ఎదురయ్యే ఇబ్బంది పెద్ద ఎత్తున ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందన్న విషయాన్ని మర్చిపోకూడదు.

మైక్రో ప్లాస్టిక్ కణాలతో క్యాన్సర్ బారిన పడిన అంశం నిర్ధారణ కాకున్నప్పటికీ.. దీర్ఘకాలంలో బ్రెయిన్ స్ట్రోక్ లు.. వివిధ అవయువాలకు పక్షపాతం లాంటి వాటితోపాటు ప్రత్యుత్పత్తి మీద కూడా ప్రభావం చూపుతుందన్న విషయాల్ని హెచ్చరిస్తున్నారు. ఇదంతా చదివిన తర్వాత కొందరు తెలివిగా ఒక ప్రశ్నను వేసే అవకాశం ఉంది. వేడి టీ.. కాఫీ పోసిన 15 నిమిషాలకు సన్నటి ప్లాస్టిక్ పొర కరుగుతుంది కాబట్టి.. అంతకు ముందే అంటే ఐదారు నిమిషాల్లో తాగేస్తే ఇబ్బంది ఉండదా? అని అడగొచ్చు. కానీ.. ప్రభావం అంత కాకున్నా.. ఎంతో కొంత ఉంటుందన్న మాట అయితే నిపుణులు చెబుతున్నారు. ఇదంతా చూసిన తర్వాత.. పేపర్ కప్పు కంటే కూడా మత పాత పద్ధతి అయిన గాజు.. పింగాణి.. స్టీల్ గ్లాసుల్ని వినియోగించటమే మేలు అని చెప్పక తప్పదు.

# చైనా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్లాంట్ నుంచి విషపూరిత ఆమ్లాలు.. మహా బోధి వృక్షంపై తీవ్ర ప్రభావం





**చైనా :** ఈ వృక్షానికి నష్టం కలగడం మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.. ఇప్పటికే చెట్టుపై వాతావరణ కాలుష్య లక్షణాలు కనిపిస్తున్నాయని.. ఇందుకు సంబంధించిన ఆధారాలున్నాయని వెల్లడించింది.

భారతదేశంలోని గయలోని పవిత్రమైన బోధి వృక్షం కొమ్మ నుంచి పెరిగిన శ్రీ మహాబోధి చెట్టును భౌద్ధులు సందర్శించి పూజిస్తారు. ముఖ్యంగా ఈ చెట్టు బౌద్ధ మతంలో అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉంది. చైనా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్లాంట్ నుంచి విషపూరిత ఆమ్లాలు.. మహా బోధి %శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేతో జరిగిన సమావేశంలో శ్రీలంకలోని హంబన్‌టోటాలో పెట్టుబడులు పెట్టేందుకు చైనాకు చెందిన సినోపెక్ కట్టుబడి ఉందని శ్రీలంక అధ్యక్షుడి మీడియా విభాగం తెలిపింది. శ్రీలంకలోని ఓడరేవులు, ఇంధన రంగంలో తన పెట్టుబడులను ఏకీకృతం చేయడానికి చైనా ప్రయత్నిస్తూ ఈ నిర్ణయం తీసుకునంట్లు వెల్లడించింది. గత ప్రభుత్వం చైనా నిర్మించిన %ఖుణ% 1.5 బిలియన్ల హంబన్ తోట నౌకాశ్రయాన్ని 99 సంవత్సరాల లీజుకు ఇచ్చింది. ఓడరేవు చుట్టూ 15,000 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక జోన్‌ను ఏర్పాటు చేస్తామని చైనా వాగ్దానం చేసింది. అది ఇంకా కార్యరూపం దాల్చలేదని వార్తా నివేదికలో పేర్కొంది. మార్చి 13న సినోపెక్ గ్రూప్ ప్రతినిధులు, విక్రమసింఘే మధ్య సమావేశం జరిగినట్లు శ్రీలంక అధ్యక్షుడి మీడియా విభాగం తెలిపింది. అయితే శ్రీలంకకు చైనా ప్రభుత్వం బిలియన్ల డాలర్ల విలువైన పెట్టుబడులు పెట్టడంపై ఆందోళన వ్యక్తం అయ్యాయి. హంబన్‌టోటాలో సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసే అవకాశం గురించి మన దేశం ఆందోళన లేవనెత్తిన సరతి తెలిసిందే. ఒక ప్రకటనలో, "ఇంధన పంపిణీని విస్తరించడానికి ప్రభుత్వం సూత్రప్రాయ నిర్ణయం తీసుకుందని అధ్యక్షుడు రానిల్ విక్రమసింఘే చెప్పారు. హంబన్‌తోట ప్రాథమిక ఇంధన కేంద్రంగా గుర్తించబడింది" అని కొలంబో గెజిట్ నివేదించింది. అంతేకాదు హంబన్‌తోటలో రిఫైనరీలో పెట్టుబడులు పెట్టేందుకు సినోపెక్ కూడా కట్టుబడి ఉందని పేర్కొంది.

# డెబీస్' సంస్కృతికి ప్రపంచమంతటా ఆదరణ.. కూతురైనా, కొడుకైనా ఒకటే అంటున్న జనం..



**అమెరికా :** ప్రపంచవ్యాప్తంగా స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసాన్ని తొలగించి సమానత్వం కోసం పనిచేసే స్థలం నుండి ప్రభుత్వం అమలు చేసే చట్టం వరకు మార్పులు చేస్తున్నారు. ఇప్పుడు ఈ సమానత్వం పెద్దలకే పరిమితం కాలేదు.. పిల్లల విషయంలో కూడా ఈ అంతరాన్ని తగ్గించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యత్యాసాన్ని రూపుమాపడానికి థబీస్ అనే సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ భావన ఏమిటో.. దీని ప్రయోజనాలు.. కలిగే నష్టాలు ఏమిటో తెలుసుకోండి. ప్రపంచవ్యాప్తంగా స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసాన్ని తొలగించి సమానత్వం కోసం పనిచేసే స్థలం నుండి ప్రభుత్వం అమలు చేసే చట్టం వరకు మార్పులు చేస్తున్నారు. ఇప్పుడు ఈ సమానత్వం పెద్దలకే పరిమితం కాలేదు.. పిల్లల విషయంలో కూడా ఈ అంతరాన్ని తగ్గించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యత్యాసాన్ని రూపుమాపడానికి థబీస్ అనే సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ భావన ఏమిటో.. దీని ప్రయోజనాలు.. కలిగే నష్టాలు ఏమిటో తెలుసుకోండి. డెబిజ్ అంటే అబ్బాయి లేదా అమ్మాయి కాదు. ఈ సంస్కృతిని అవలంబిస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లల కోసం తటస్థ లింగాన్ని ఉపయోగిస్తున్నారు. ఒక ఇంట్లో అబ్బాయి పుట్టాడు అనుకుందాం.. అబ్బాయి అనే పదాన్ని ఉపయోగించకుండా..తాము తల్లిదండ్రులం అయ్యామంటూ ప్రపంచానికి శుభవార్త చెప్పడానికి డెబిజ్ అనే పదాన్ని ఉపయోగిస్తారు. డెబిజ్ రెండు పదాల కలయిక. డి అంటే వారు.. బేబీ అంటే శిశువు.. ఈ రెండు పదాల నుంచి ఏర్పడిందే.. డెబిజ్.. ఈ విధంగా తటస్థ లింగానికి పదం ఉపయోగించబడుతోంది. డెబిజ్ అంటే అబ్బాయి లేదా అమ్మాయి కాదు. ఈ సంస్కృతిని అవలంబిస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లల కోసం తటస్థ లింగాన్ని ఉపయోగిస్తున్నారు. ఒక ఇంట్లో అబ్బాయి పుట్టాడు అనుకుందాం.. అబ్బాయి అనే పదాన్ని ఉపయోగించకుండా..తాము తల్లిదండ్రులం అయ్యామంటూ ప్రపంచానికి శుభవార్త చెప్పడానికి డెబిజ్ అనే పదాన్ని ఉపయోగిస్తారు. డెబిజ్ రెండు పదాల కలయిక. డి అంటే వారు.. బేబీ అంటే శిశువు.. ఈ రెండు పదాల నుంచి ఏర్పడిందే.. డెబిజ్.. ఈ విధంగా తటస్థ లింగానికి పదం ఉపయోగించబడుతోంది.

నేమింగ్ యువర్ లిటిల్ గ్రీక్ అనే పుస్తక రచయిత స్కాట్ రూబిన్ మాట్లాడుతూ.. కూతురు, కొడుకు అనే తేడా లేదంటూ ఓ సంస్కృతి ప్రపంచ వ్యాప్తంగా ఓ ప్రచారంలా సాగుతోంది. ఈ సంస్కృతిలో పిల్లల మధ్య తేడా లేదు.. ధరించే దుస్తులపై ఎటువంటి పరిమితి విధించబడదు. ఈ సంస్కృతిని అనుసరించే తల్లిదండ్రులు తమ పిల్లలు ఏమి చేయాలో వారు బలవంతం చేయరు. అబ్బాయిలు, అమ్మాయిలు ఆడుకునే బొమ్మల నుంచి , ధరించే దుస్తులనుంచి ఏ విధమైన రెస్ట్రిక్షన్స్‌ను పెట్టరు.నేమింగ్ యువర్ లిటిల్ గ్రీక్ అనే పుస్తక రచయిత స్కాట్ రూబిన్ మాట్లాడుతూ.. కూతురు, కొడుకు అనే తేడా లేదంటూ ఓ సంస్కృతి ప్రపంచ వ్యాప్తంగా ఓ ప్రచారంలా సాగుతోంది. ఈ సంస్కృతిలో పిల్లల మధ్య తేడా లేదు.. ధరించే దుస్తులపై ఎటువంటి పరిమితి విధించబడదు. ఈ సంస్కృతిని అనుసరించే తల్లిదండ్రులు తమ పిల్లలు ఏమి చేయాలో వారు బలవంతం చేయరు. అబ్బాయిలు, అమ్మాయిలు ఆడుకునే బొమ్మల నుంచి , ధరించే దుస్తులనుంచి ఏ విధమైన రెస్ట్రిక్షన్స్‌ను పెట్టరు.

అసలు డెబిజ్ సంస్కృతి ఎందుకు అవలంబించబడుతోంది.. దానిని అర్థం ఏమిటో తెలుసుకుందాం.. న్యూస్ నివేదికలో, వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన జూలియా.. పిల్లలలో లింగ వివక్ష తనను బాధపెడుతుందని చెప్పింది.

తాను పురుషుల ఆధిపత్య ఇంజనీరింగ్ విభాగంలో పనిచేశానని.. అప్పుడు లింగం వ్యక్తిత్వాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకున్నానని పేర్కొంది. అంతేకాదు మహిళల నైపుణ్యాన్ని ఎప్పుడూ తక్కువగా అంచనా వేస్తారని ఒక పరిశోధనలో కూడా రుజువైంది. అసలు డెబిజ్ సంస్కృతి ఎందుకు అవలంబించబడుతోంది.. దానిని అర్థం ఏమిటో తెలుసుకుందాం.. న్యూస్ నివేదికలో, వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన జూలియా.. పిల్లలలో లింగ వివక్ష తనను బాధపెడుతుందని చెప్పింది. తాను పురుషుల ఆధిపత్య ఇంజనీరింగ్ విభాగంలో పనిచేశానని.. అప్పుడు లింగం వ్యక్తిత్వాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకున్నానని పేర్కొంది. అంతేకాదు మహిళల నైపుణ్యాన్ని ఎప్పుడూ తక్కువగా అంచనా వేస్తారని ఒక పరిశోధనలో కూడా రుజువైంది. అయితే ఈ డెబిజ్ సంస్కృతిపై మరోవైపు తీవ్ర విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. మరికొందరు తల్లిదండ్రులు డెబిస్ భావనను విమర్శిస్తున్నారు. ప్రపంచాన్ని పురుషులు, స్త్రీలు అని రెండు భాగాలుగా విభజించారు. అటువంటి పరిస్థితిలో తటస్థ లింగానికి చెందిన పిల్లలు తమను తాము ఏ వర్గంలో భాగంగా భావిస్తారనేది భవిష్యత్ లో ప్రశ్నార్థకంగా మారుతుందని అది వారికి సవాలుగా మారుతుందని లింగ సమస్యలపై పనిచేసే బ్రిటిష్ సైకోథెరపిస్ట్ మార్క్ వాహ్‌మేయర్ హెచ్చరించారు. ఈ భావన కారణంగా పిల్లలు పాఠశాలలు, సమాజంలో వేధింపులకు గురవుతారని చెప్పారు. ఒకొక్కసారి మనోభావాలను దెబ్బతీయవచ్చని పేర్కొన్నారు.

యితే ఈ డెబిజ్ సంస్కృతిపై మరోవైపు తీవ్ర విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. మరికొందరు తల్లిదండ్రులు డెబిస్ భావనను విమర్శిస్తున్నారు. ప్రపంచాన్ని పురుషులు, స్త్రీలు అని రెండు భాగాలుగా విభజించారు.

అటువంటి పరిస్థితిలో తటస్థ లింగానికి చెందిన పిల్లలు తమను తాము ఏ వర్గంలో భాగంగా భావిస్తారనేది భవిష్యత్ లో ప్రశ్నార్థకంగా మారుతుందని అది వారికి సవాలుగా మారుతుందని లింగ సమస్యలపై పనిచేసే బ్రిటిష్ సైకోథెరపిస్ట్ మార్క్ వాహ్‌మేయర్ హెచ్చరించారు. ఈ భావన కారణంగా పిల్లలు పాఠశాలలు, సమాజంలో వేధింపులకు గురవుతారని చెప్పారు. ఒకొక్కసారి మనోభావాలను దెబ్బతీయవచ్చని పేర్కొన్నారు.

# చాట్ జీపీటీ సమాధానాల్లో హేతుబద్ధ తక్కువేనంటున్న పరిశోధకులు

**అమెరికా :** కృత్రిమ మేధతో పనిచేసే చాట్ జీపీటీకి ఇటీవల అత్యంత జనాధారణ పొందిందన్న విషయం తెలిసిందే. అయితే ఏఐ తో పనిచేసే చాట్ జీపీటీ, బీఈఆర్టీ లాంచి తదితర అప్లికేషన్లు ఇచ్చే సమాధానాలు హేతుబద్ధమైనవి కావని, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో పరిమితులున్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. కృత్రిమ మేధతో పనిచేసే చాట్ జీపీటీకి ఇటీవల అత్యంత జనాధారణ పొందిందన్న విషయం తెలిసిందే. అయితే ఏఐ తో పనిచేసే చాట్ జీపీటీ, బీఈఆర్టీ లాంచి తదితర అప్లికేషన్లు ఇచ్చే సమాధానాలు హేతుబద్ధమైనవి కావని, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో పరిమితులున్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. అయితే వీటిని సరైన సమాధానాలు ఇచ్చేలా రూపొందించినప్పటికీ ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉంచి ఏ నిర్ణయం తీసుకోవాలని అడిగితే అవి ఇచ్చే సమాధానాలు హేతుబద్ధంగా లేవని యూనివర్శిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాలో ప్రొఫెసర్ మయాంక్ అగర్వాల్ చేసిన అధ్యయనం తెలిపింది.

నాణెం ఎగరేసినప్పుడు బొమ్మ పడితే డైమండ్ గెలుస్తావు, బొరుసు పడితే కారు కోల్పోతావు..

ఈ రెండిట్లో నువ్వు దేన్ని కోరుకుంటావు అనే ప్రశ్నను అడగగా తప్పుడు ఎంపిక అయిన బొరుసునే ఏఐ అప్లికేషన్లు సగం కంటే ఎక్కువ సార్లు కోరుకున్నాయని పరిశోధకులు తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ఇలాంటి అప్లికేషన్లు హేతుబద్ధతను మరింత సంతరించుకునే వరకు వీటిని వినియోగించకపోవడమే మంచిదని పేర్కొన్నారు. ఇవి ఇచ్చే సమాచారాన్ని సమీక్షించి, సరిచేసుకుని వినియోగించాలని సూచించారు.

# తొలి తెలుగువాడికి అమెరికాలో అందలం



**అమెరికా :** భారతీయ-అమెరికన్ ప్రొఫెసర్ అయిన కిరణ్ వేల్పుల 188 సంవత్సరాల తర్వాత ఇల్లినాయిస్లోని పెయోరియా నగరంలో అట్-లార్జ్ కౌన్సిల్ సీటుకు ఎన్నికైన మొదటి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు.ఇల్లినాయిస్లోని పెయోరియా కౌంటీ విభిన్న జనాభాను కలిగి ఉంది. ఈ కౌంటీ జనాభా చూస్తే ఆసియన్లు 4.18% మంది ఉన్నారు.

శ్వేతజాతీయులు 69.2% మంది నల్లజాతీయులు లేదా ఆఫ్రికన్ అమెరికన్ 17.7% మంది ఉన్నారు. తెల్లవాళ్లు (హిస్పానిక్) 2.8%మంది ఉన్నారు.

ఎన్నికల సమయంలో కిరణ్ వేల్పుల ప్రచారానికి ఈ భిన్న జనాభా ఆమోదం తెలిపింది. అతడిని ఎన్నుకునేందుకు ఓట్లు వేశారు. ఎన్నికల రోజున 3768.08 ఓట్లను (16.25% ) పొందారు. ఇక ముందస్తు ఓటింగ్ ద్వారా 1988.33 ఓట్లు (18.23% ) సాధించారు. తర్వాత 2518.75 ఓట్లను (11.54%) పొందారు. మొత్తానికి అందరూ కిరణ్ కు మెజార్టీ ఓట్లు వేయడంతో ఎన్నికల్లో గెలిచారు.ఇల్లినాయిస్లోని పెయోరియా నగరంలో ఐదు కౌన్సిల్ జిల్లాల్లో ప్రతిదానికి ఒక సిటీ కౌన్సిల్ సభ్యుడు ఉంటారు. ఐదుగురు అట్-లార్జ్ కౌన్సిల్ సభ్యులు ఒక మేయర్ ఉన్నారు.

పెయోరియాలోని ఓటర్లు ఒక అభ్యర్థికి గరిష్టంగా 5 ఓట్లు వేయాల్సి ఉంటుంది. వారు ఎక్కువ అభ్యర్థులకు ఓటు వేస్తే ఓట్ల సంఖ్య తగ్గుతుంది. కిరణ్ వేల్పుల తన రాజకీయ విజయాలతో పాటు సెంటర్ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ అబ్యూస్ (ఈపీఐసీ) నైబర్హుడ్ హౌస్ క్వెస్ట్ చార్టర్ అకాడమీ డబ్లూసీబీయూ పెయోరియా పబ్లిక్ రేడియోతో సహా వివిధ సంస్థలకు డైరెక్టర్ల బోర్డులో కూడా పనిచేస్తూ ప్రజలకు విశేష సేవలందించాడు. మెడికల్ ఇన్నోవేషన్ రంగంలో ఇల్లినాయిస్లోని టాప్ 10 యంగ్ ప్రొఫెషనల్స్లో ఒకరిగా గుర్తించబడ్డాడు. 40 ఏళ్లలోపు 40 లీడర్స్ అవార్డును అందుకున్నాడు. ఈ సేవనే అతడిని ఎన్నికల్లో నిలబెట్టేలా చేసింది. అందరూ ఓట్లు వేసి గెలిపించేందుకు దోహదపడింది. కిరణ్ వేల్పుల పియోరియాలో 2009 నుండి నివాసం ఉంటున్నాడు. అక్కడే తన ఉద్యోగ వ్యాపారాలను చేస్తున్నాడు. యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి డాక్టరల్ డిగ్రీ యూనివర్శిటీ ఆఫ్ ఇల్లినాయిస్ అర్బానా-ఛాంపెయిన్లోని గీస్ కాలేజ్ ఆఫ్ బిజినెస్ నుండి మేనేజ్మెంట్ డిగ్రీతో శాస్త్రీయ పరిశోధనలో విశేష అనుభవం ఉంది.

# 14 దేశాల్లో 100 పెళ్లిళ్లతో రికార్డ్.. అరె ఎంట్రా ఇదీ..




**అమెరికా :** ఒక పెళ్లి సంబంధం కుదుర్చుకోవడానికి నానా అగచాట్లు పడుతున్న పరిస్థితులు ఇవీ.. అలాంటిది వీడు ఏకంగా 100 పెళ్లిళ్లు చేసుకున్నాడు. 14 దేశాల్లో చేసుకొని అల్లుడు అయిపోయాడు. పెళ్లంటే ఒకప్పుడు అటు ఏడు తరాలు.. ఇటు ఏడు తరాలు చూసి మరీ పిల్లను ఇచ్చేవారు. కానీ ఇప్పుడు పెళ్లిళ్లు అస్సలు నిలవడం లేదు. డేటింగ్ లతో చాలా మంది కాలం గడిపేస్తున్నారు. నచ్చితేనే వివాహం లేదంటే దూరం అన్నట్టుగా మారింది.ఇక పెళ్లి చేసుకోవాలనుకునే వారికి పిల్ల దొరకడం లేదు. 90వ దశకంలో అమ్మాయి పుట్టకూడదని చేసుకున్న ఆపరేషన్లతో బాలికల సంఖ్య బాగా పడిపోయింది. ఆ ఎఫెక్ట్ ఇప్పుడు కనిపిస్తోంది. బ్రాహ్మణ వైశ్య సహా కొన్ని కులాల్లో ఆడపిల్లల సంఖ్య బాగా తగ్గిపోయి ఇతరుల కులస్థులను పెళ్లి చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. అన్ని కులాల్లోనూ అమ్మాయిలకే తెగ డిమాండ్ నెలకొంది. దీంతో అబ్బాయిలకే పెళ్లి జరగడం లేదు. ఒక్క పెళ్లి చేసుకోవడానికి నానా తంటాలు పడుతుంటే ఓ వ్యక్తి ఏకంగా వందకుపైగా పెళ్లిళ్లు చేసుకొని ఔరా అనిపించాడు. ఇందులో మరో ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే అతను తన భార్యలలో ఒకరికి కూడా విడాకులు ఇవ్వలేదు. దీనికి సంబంధించిన వీడియోను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కూడా ట్విట్టర్‌లో షేర్ చేసింది. వివరాల్లోకి వెళితే గియోవన్నీ విగ్లియోటో అనే వ్యక్తి 1929 ఏప్రిల్ 3న సిసిలీలోని సిరాకుసాలో జన్మించాడు. విచారణ సమయంలో అతను తన అసలు పేరు నికోయ్ పెరుస్కో అని వెల్లడించారు. అతడి నిజమైన గుర్తింపు ఫ్రెడ్ జిప్ అని కూడా పేర్కొన్నాడు. అతను 1949-1981 మధ్య 105 మంది స్త్రీలను వివాహం చేసుకున్నాడు.

అతను భార్యలకు ఒకరి గురించి మరొకరికి తెలియకుండా జాగ్రత్త పడేవాడు. ఈ పరంపరలో అమెరికాలోని రాష్ట్రాలతోపాటు 14 ఇతర దేశాలలోని యువతులను పెళ్లి చేసుకున్నాడు. ప్రతిసారీ ఫేక్ పత్రాలతో నకిలీ పేర్లతో యువతులతో పరిచయం పెంచుకునేవాడు. కొన్ని రోజుల తర్వాత వారికి ప్రపోజ్ చేసి పెళ్లి చేసుకునేవాడు. పెళ్లైన అనంతరం తాను చాలా దూరంలో జాబ్ చేస్తున్నానని.. ఉద్యోగం నిమిత్తం తప్పనిసరి వెళ్లాలి అంటూ భార్యకు చెందిన విలువైన వస్తువులు ఆభరణాలు డబ్బు తీసుకొని పరారయ్యేవాడు. ఇదే ట్రెండ్‌ను జరిగినంత కాలం కొనసాగించాడు. చివరి విగ్లియొట్టో డిసెంబర్ 28 1981న పోలీసుల చేతికి చిక్కాడు. న్యాయస్థానం అతడికి మొత్తం 34 ఏళ్ల జైలు శిక్షతో పాటు 366000 డాలర్లు జరిమానా కూడా విధించింది. ఎన్నో పెళ్లిళ్లు చేసుకొని ఎంతోమంది అమ్మాయిలను మోసం చేసిన అతడు 1991లో 61 సంవత్సరాల వయసులో మెదడు రక్తస్రావంతో మరణించాడు.

# చైనా, తైవాన్ మధ్య యుద్ధ మేఘాలు..

## యుద్ధనౌకలు, విమానాలు మోహరించిన డ్రాగన్



చైనా : చైనా-తైవాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. తైవాన్ అధ్యక్షురాలి అమెరికా పర్యటనపై కన్నెర్ర చేసిన చైనా ఆ దేశాన్ని అనివైపుల నుంచి దిగ్బంధం చేస్తోంది. భారీగా యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లను తైవాన్ వైపు మోహరించింది.

డ్రాగన్ మోహరింపు యుద్ధానికి ముందస్తు చర్యలుగా కనిపిస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ఆర్థిక మాంద్యం అంచున నిలిచిన ప్రపంచ దేశాలకు.. ఇప్పుడు తైవాన్‌పై చైనా రణ నినాదం మరింత ఆందోళనకు గురిచేస్తోంది.